# చాయ్ గరమ్

ముసునూరు
శివరామకృష్ణరావు

ఆదివారము ఆఫీసుకు సెలవవటం మూలాన ఏదో ఇంటిదగ్గర పడక కుర్చీలో కునికిపాట్లు పడుతున్నాను. ధర్మపత్ని శిరంబు శూలవిశిఖ ప్రకరంబున నొంచినట్టులయి పక్కమంచంలో ఊగులాడుతుంది. ఎండవిపరీతంగా కాస్తుండటం చేత నిదురపట్టక ఏమీ తోచక ప్రక్కనున్న పేపరుతీశాను. ఒకసారి చిత్తుగా మరొకసారి ఫెయిర్‌గా ఇదివరకే చూడటం అయింది ఇప్పుడు నీటుగా బొమ్మలు ప్రకటనలు తిరగెయ్యడం మొదలు పెట్టా. ఇంతలో నాకళ్ళు "ఇండియా టీఎక్స్‌పాన్‌షన్ బోర్డు" వారి ప్రకటనలపై నగ్నమయాయి· మనస్సు టీ తాగబుద్ధివెయటం లేదా అంది. ఆత్మారాముడుకూడా ఏకీభవించి శుభస్యశీఘ్రం అన్నాడు,

అవసరాలు తీర్చే "ఆవిడ" ఉందిగా. ఆడిగాను ధర్మపత్నిగదా దబ్బున చేయమన్నాను. బాబోయ్ ఇంకేం తిరుగుబాటు చేసింది రాత్రే చూశాం "తిరుగుబాటు" ను) స్త్రీ పురుషుని అవసరాలుతీర్చే యంత్రమనుకున్నారా అని మహాకాళిలా విజృంభించేసరకి మగవాళ్ళు ఉత్తవెధవాయిలోయ్ అన్నట్టులనిపించింది. ఇదికమ్యూనిష్టు లెక్చర్ ఇవ్వటమేకాక వాళ్ళసమ్మె ఆయుధం కూడా ప్రయోగించిందన్నమాట దీని సమ్మెను కూలద్రోయటానికి మా అబ్బాయిని అమ్మాయిని ఆ పిల్లనికూడా కూడగట్టుకొని కార్యరంగలో ఉపక్రమించా.

అగ్గిపెట్టెకోసం వెతకటంతో ఆరంభం అయింది నాటకం– శ్రీమతిగారి చెడ్డసలహా వినవలసిన వాడనవుటంవల్ల చక్కని సిగరెట్లుమాని వెయ్యాలిసి వచ్చింది ఆడవాళ్ళకేం తెలుసు సిగరెట్‌మజా. ద్రోహి సినిమా అన్నా చూచివున్నట్టయితే సరోజమాటలువినిఅన్నా నన్నేమే అనేదికాదు. వెధవది డబ్బాలు సరిగా లేనిసమయంలో వచ్చింది. పున్నామనరకంనుంచి తలిదండ్రులను రక్షించే పవిత్రుడున్నాడుచూశాకూ వాడిని అడిగాను. వాడుదొడ్లోనుంచి అడుగులో అడుగువేసుకుంటూ వస్తున్నాడు. ఎంగిలిపీకలు ఎలిగించటానికి ఎత్తికళ్ళి మరచిపోయిన అగ్గిపెట్టెను, అమ్మ అయిపోయిందనుకొని పారవేసింది నాన్నా అంటూ తెచ్చియిచ్చాడు. చూశారా! వెధవ ఎన్ని టక్కులు నేర్చాడో కలికాలం కలికాలం కాకపోతే చక్కగా అన్నంతినక మీరు టీ కోసం శ్రమపడటం ఎందుకు అంటారుమీరు. మరినేను అలవాటయిన పెద్దవాడివి

ఒకసారి చలికాలంలో పొయ్యిదగ్గర కూర్చుని చూశాను అలాగే నాజూకుగా నాలుగుబొగ్గులువేసి రెండుబొట్లు కిరసనాయిల్ (రేషన్‌గా మరి) వేశి అగ్గిపుల్ల పెట్టాను. వేసిన కిరసనాయిలు కొస్తామండే పొడుకంపుతో పొగరావటం మొదలుపెట్టింది. ఇలా ఆడవంట లాభంలేదనుకొని పొయ్యినిండా బొగ్గులువేసి బుడ్డి కిరసనాయిలు పోశాను. (పట్టుదలకు) అగ్గిపుల్ల అంటించేసరికి ఇకచూడండి. గుణసుందరిలో మహేంద్రమణిలా ధగధగా మండటం మొదలెట్టి ముక్కానీ చింతపండుతో తెల్లచేసిన పాత్రనుకాస్తా మసిచేసి ఊరుకుంది.

టీపొట్లం చెంబా తీసుకొని లెక్కవేశాను, నాకు, ఆవిడకు అబ్బాయికి, అమ్మాయికి, పిల్లిపిల్లకుకు (నాకు పిల్లులన్నా ఎలుకలన్నా మహా ఇష్టంలెండి) వెరశి చిల్లర ఖర్చుతో సహా ఆరు చెంచాలు నీళ్ళలో పోశాను. ఇక పాలుకొవద్దూ మరి, రోజూ ఆవిడ ప్రక్కింటి పయిడెమ్మదగ్గర తెచ్చేది. ఇంకేం అమ్మాయిని పిల్లితోడుతో పంపాను. మరిమీ గృహంలో చేసేవానికేటీ మీ ఆవిడ సమ్మెలు చేస్తుంది మీరు పనిచేసే వానికే టీ అంటున్నారు. మీరు కమ్యూనిష్టులయ్యి వుంటారని రిపోర్టిచ్చేరు· మనలో మనకెందుకు చెప్పబాకండీ దెబ్బలు తినాలిముందు, పాలు

తెచ్చారు పాలలో నీళ్ళు కలపటం వల్లనే గదా హోటల్సులో టీ బాగాండి. కాబట్టి తెచ్చిన పాలను తెచ్చినట్లే పోశాను. ఒకసారి అన్నం ముందు కూర్చుంటే అన్నిపనులయిన తర్వాత కూడా సాంబారును పొయ్యిమీద అట్టేపెట్టి అలా వుంచితే బావుంటుందని చెప్పింది నా చెంచలాక్షి. అందుకని 5 నిముషాలు అలానే దీని పొయ్యి మీదుంచాను.

అలా వెనక్కు తిరిగి చూద్దును కదా అర్థాంగి అబ్బాయి, అమ్మాయి, పిల్లిపిల్ల గుండ్రబిల్లి సమావేశం జరిపారు. ఆవిడ విపరీతంగా నవ్వుతూ చార్ చాలావ్ అంది. చెప్పొద్దూ నాకు పుండు మీద కారంజల్లినట్లనిపించింది కష్టపడి కాచినటీని ఆపళాన మొఖంమీద పోద్దాం అన్నంత కోపం వచ్చింది. కాని ఏదో సభ్యతను పాటించి (లేకపోతే విడాకులిస్తే) శాంతమే భూషణం అనుకొని కప్పులలోనన్నా పోయకూడదూ అన్నాను. (ఎంత శ్రమపడ్డాను దీనిమూలంగా మరిపట్టుదలలో) రోజూ వాళ్ళిలా చేస్తారో.

పెద్దగా చదవబోకండి. మీవాళ్ళిన్నాళ్ళో గర్వంతో మీకొంప ముంచుతారు. ఇంతవరకూ చేసినవారు కప్పులలో పోయడానికి కష్టపడుతున్నారా అంటూ కప్పులలో పోయడం మొదలెట్టింది. ఇంతలో నేనూ ఆవిడ తమ్ముడు (మా బావమరది) వచ్చాడు- సమయానికి వచ్చేవోయ్ అంటూ స్వాగతం ఇచ్చాం. నేను చిల్లరగా ఒక కప్పుఅన్నందుకు మీకు నవ్వొచ్చింది. ఇందాకా కానిదానికి అవసరం కలిగింది చూశారా నేను ఏదైనా అంతే ఎంతో జాగ్రత్తగా చూచి చూచి వజ్రానికి సానపెట్టినట్లు పని జేస్తాను. టీ నోటికెత్తిన మా ఆవిడ బావమరదుల మొఖాలు మసిబొగ్గుల్లా తయారవటం వల్ల ఏమిటి సంగతి అంటూ నేనుకూడా కాసిని నోటిలో పోసుకున్నాను అబ్బ చేదువిషం- పంచదార సంగతి మీరన్నా జ్ఞాపకం చేశారుకాదు ఎంతఅవమానం మాటల సందడిలో పంచదార మరచిపోయానట్రా అంటూ మా ఆవిడ పంచదార వేసిఇచ్చింది. మళ్ళా మా బావమరది మాయింటికి వస్తేవట్టు. మా ఆవిడ చెప్పినపని చేయకుండా వుంటేవట్టు. మరి నేను పట్టుదలకు పోతేవట్టు.


# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1588

12, తంబుచెట్టి వీధి, మదరాసు 1

★

(ప్రచురణ : ప్రతి ఆదివారం)

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరించబడదు

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం



## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు